









# నా భార్య, కుమారుడి ఆచూకీ తెలపండి ప్లీజ్..

సిటీబ్యూరో : రెండేళ్ల నుంచి నా భార్య, కుమారుడి ఆచూకీ తెలియడం లేదు.. పిల్లాడిని నాకు దక్కకుండా చేసేందుకే నా భార్య కొడుకును కిడ్నాప్ చేసింది. నా బిడ్డను దూరం చేయడం అమానుషం.. దయచేసి నా కుమారుడిని వెతకడంలో సాయం చేయండి ప్లీజ్...అంటూ అమెరికాకు చెందిన ఎన్నారై డాక్టర్ రవిచంద్రన్ కన్నీళ్ల పర్యంతమయ్యాడు. శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగేళ్ల క్రితం విజయశ్రీతో వివాహం జరిగిందని, ఇది జరిగిన కొన్నాళ్లకు మనస్పర్థలతో తమకు ఫెడరల్ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు తెలిపారు.

అయితే తమ పిల్లాడి సంరక్షణ 40 శాతం తండ్రి వద్ద, 60 శాతం తల్లి వద్ద నిర్ణయించి కోర్టు విడాకులు మంజూరు చేసిందని, అనంతరం విజయశ్రీ రెండేళ్లక్రితం కుమారుడితో సెలవులు గడి శ్రీందు కు భారత్‌కు వచ్చినట్లు వివరించారు. నాటి నుంచి నేటివరకు వారి ఆచూకీ లభించడం లేదని డాక్టర్ రవిచంద్రన్ ఆవేదన వ్యక్తం చేశారు.

మీడియా సహకరించాలి : అనేక సందర్భాల్లో కిడ్నాప్‌నకు గురైన వారి విషయంలో మీడియా ఎంతో బాధ్యతగా వ్యవహరించిందని, ఇప్పుడు కూడా తన భార్య, కుమారుడిని వెతకడంలో సాయం చేయాలని డాక్టర్ రవిచంద్రన్ విజ్ఞప్తి చేశారు.

Back to Listing Page

(0) Comments so far

కామెంట్స్

Post Your Comments:

Submit









Entire Contents © 2008 Sakshi